ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

## విజయవంతంగా నింగిలోకి అగ్నిబాన్ రాకెట్

### ఇస్రో చరిత్రలో మరో రికార్డు...



ఇయ్యాల్టి న్యూస్, ఇస్రో, మే 30 :భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ తిరుపతి జిల్లా సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి గురువారం ఉదయం 7.15 గంటలకు అగ్ని బాన్ రాకెట్ ప్రయోగం చేశారు. ఈ ప్రయోగం విజయవంతం అయ్యింది. ఈ రాకెట్?ను అగ్ని కుల్ కాస్మోస్ ఏరో స్పేస్ సంస్థ ఏర్పాటు చేసింది. దేశంలోనే తొలి సెమి క్రయోజనిక్ ఆధారిత రాకెట్?గా ఇది నిలువనుంది. దీంతో దేశంలో ప్రైవేటు రాకెట్ ప్రయోగాల పరంపర మొదలైందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈనెల 28న వాయిదా పడిన ప్రయోగం ప్రస్తుతం విజయవంతమైంది.



శుక్రవారం 31, మే 2024




కూల్ కబర్...రెండు రోజుల ముందుగానే....కేరళను ముద్దాడిన రుతుపవనాలు.. 2లో



పట్టువదలని విక్రమార్కుడు...పదో తరగతి పది సార్లు రాసి పాసైండు 2లో



అప్పగింతల వేళ పెండ్లి పిల్ల ఎక్కి ఎక్కి ఏడుపు....నెట్టింట 2కోట్ల మందికి పైగా ఓదార్పు..! విషయం ఏందంటే.. 3లో



జూన్ 1న సరికొత్త రికార్డు సృష్టించాలి...వారణాసి ఓటర్లకు ప్రధాని మోదీ వినతి 3లో

## తెలంగాణ కొత్త గీతానికి ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్

### ఆ రోజే సీఎం చేతుల మీదుగా రిలీజ్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30 :** 'జయ జయహే తెలంగాణ' గేయాన్ని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ధి ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే వేడుకల సందర్భంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని చెప్పారు. ఉద్యమ కాలంలో అందరినీ ఉర్రూతలూగించిన తెలంగాణ ఖ్యాతిని చాటిన ఈ గీతాన్ని భవిష్యత్తులో తరతరాలు పాడుకునేలా, అందరి ఆమోదంతో రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ కవి, రచయిత అందెశ్రీ ఇరవై ఏండ్ల కిందట రాసిన ఈ గీతాన్ని యథాతథంగా అమోదించినట్లు ప్రకటించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి సంగీతంతో పాటు స్వరాలు కూర్చారు.

తెలంగాణ రాష్ట్ర గీతంపై సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, జానారెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రొఫెసర్ కోదండరాం, కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు.

**జూన్ 2న లోగోకు నై..**

ఉద్యమ స్ఫూర్తికి ప్రతీకగా, తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా రాష్ట్ర ముద్రను తీర్చిదిద్దాలని భావించారు. ఈ మేరకు రుద్ర రాజేశానికి బాధ్యతలు అప్పగించారు. ఆయన పలు మోడళ్లను రూపొందించి సీఎం ముందుంచారు. వాటిని మంత్రులు, అలనాటి జేఏసీ చైర్మన్, టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాంతో కలిసి ముఖ్యమంత్రి పరిశీలించారు. ఆ తర్వాత అమరవీరుల స్థూపం తో కూడిన ఓ లోగో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇదే ఫైనల్ అని.. కాసేపట్లో ప్రకటన వస్తుందని ప్రచారం జరిగింది. లోగోలో ఏమేం ఉండాలన్న అంశంపై విస్తృతంగా చర్చకు పెట్టి ప్రజాభిప్రాయం మేరకే మార్పులు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నందున జూన్ 2వ తేదీన పరేడ్ మైదానంలో జరిగే కార్యక్రమంలో లోగో ఆవిష్కరణ ఉండదని సీఎంవో వర్గాలు తెలిపాయి. అలాగే రాచరికపు ఆనవాళ్లు లేకుండా తీర్చిదిద్దాలని భావించిన తెలంగాణ తల్లి విగ్రహంపైనా విస్తృతంగా చర్చ జరగాలని, వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలు సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కూడా ఆ రోజు ఉండే అవకాశం లేదు.

### తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల షెడ్యూల్ ఇదే




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30 : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈసారి ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఘనంగా వేడుకలకు ఏర్పాట్లు చేశారు. జూన్ 2న ఉదయం 9.30కు గన్ పార్కో అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తారు. ఉదయం 10 గంటలకు పెరేడ్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. పోలీసు బలగాల పేరేడ్, మార్చ్ ఫాస్ట్, వందన స్వీకార కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం సోనియాగాంధీ ప్రసంగం, ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెంట్లకు అవార్డులను ప్రదానం చేస్తారు. అవార్డు స్వీకర్తలతో ఫోటో సెషన్ అనంతరం కార్యక్రమం ముగుస్తుంది.

## ఆవిర్భావ వేడుకలకు తప్పకుండా రావాలి

### కేసీఆర్ కు సీఎం రేవంత్ స్పెషల్ రిక్వెస్ట్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30 : రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు తప్పకుండా హాజరు కావాలని మాజీ సీఎం కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వాన లేఖ రాశారు. వ్యక్తిగత ఆహ్వాన పత్రికను స్వయంగా కేసీఆర్ కు అందించాలని ప్రోటోకాల్ సలహాదారు హర్కర వేణుగోపాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్ కు రేవంత్ సూచించారు. జూన్ 2వ తేదీన ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల అధికారిక కార్యక్రమంలో పాల్గొనాలని లేఖలో పేర్కొన్నారు. కేసీఆర్ ను స్వయంగా కలిసి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందించేందుకు కేసీఆర్ సిబ్బందితో చర్చలు జరుపుతున్నారు. గజ్వేల్ ఫామ్ హౌస్ లో కేసీఆర్ ఉన్నారని సిబ్బంది తెలిపారు. అక్కడకు వెళ్లి స్వయంగా ఆహ్వాన పత్రిక, లేఖను అందించేందుకు హర్కర వేణుగోపాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్ ప్రయత్నిస్తున్నారు.

## తుది విడత పోలింగ్‌కు ముగిసిన ప్రచారం

### చివరి విడతలో 8 రాష్ట్రాల్లోని 57 నియోజకవర్గాల్లో రేపే పోలింగ్




ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, మే 30 : ఏడోదైన చివరి విడత లోక్ సభ ఎన్నికల ప్రచారం గురువారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. చివరి విడతలో 8 రాష్ట్రాలలోని 57 లోక్ సభ నియోజకవర్గాల్లో జూన్ 1న పోలింగ్ జరగనుంది. బీహార్ (8), హిమాచల్ ప్రదేశ్ (4), ఝూర?ండ్ (3), ఒడిశా (6), పంజాబ్ (13), ఉత్తర ప్రదేశ్ (13), పశ్చిమ బెంగాల్ (9) రాష్ట్రాలలో పోలింగ్ జరగనుంది. చండీగఢ్‌లోనూ పోలింగ్ జరగనుంది. చివరి విడతలో పలు కీలక నియోజకవర్గాలు ఉన్నాయి. వారణాసి నుంచి ప్రధాని మోదీ, మండి నుంచి బీజేపీ అభ్యర్థిగా కంగనా రనౌత్, హామీపూర్ నుంచి కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్, గోరక్‌పూర్ నుంచి నటుడు రవికిషన్, డైమండ్ హార్బర్ నుంచి మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పోటీలో ఉన్నారు.

## బీరు ప్రియులకు గుడ్ న్యూస్

### తెలంగాణలో 26 కొత్త బ్రాండ్లు..!




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30 : తెలంగాణలో కొత్త బీర్ల బ్రాండ్లపై ఎక్సైజ్ అధికారులు క్లారిటీ ఇస్తున్నారు. రాష్ట్రంలో బీర్ల కొరత ఉండటంతో సోమ్ కంపెనీతో పాటు మరో నాలుగు కంపెనీలు ముందుకొచ్చినట్టు చెప్తున్నారు. ఈ ఐదు కంపెనీలు 26 బ్రాండ్లను సప్లై చేస్తాయని.. తెలంగాణ ఈ కంపెనీల ప్రొడక్షన్ ఉండదని క్లారిటీ ఇస్తున్నారు. బీర్ల సప్లైలో యూబీ కంపెనీదే మెజారిటీ వాటా. గత సర్కార్ యూబీ కంపెనీకి 450 కోట్లు పెండింగ్ పెట్టిందని, అందుకే బీర్ల సప్లైని ఆ కంపెనీ తగ్గించింది. బీర్ల కొరత విషయం తెలుసుకొని ఐదు కంపెనీలు సప్లైకి ముందుకొచ్చాయి. తెలంగాణ ప్రభుత్వం ఫిక్స్ చేసిన రేట్లకే బీర్ల సరఫరాకు కంపెనీలు అంగీకరించినట్టు చెప్తున్నారు ఎక్సైజ్ అధికారులు.

## దంచికొడుతున్న ఎండలు..

### వర్షాలపై కీలక అప్‌డేట్ ..!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30 : తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. వర్షాలు ముఖం చాటేయడంతో ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. మళ్లీ గరిష్ఠ ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. రాష్ట్రంలో జూన్ ఒకటి నుంచి మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. జూన్ ఒకటిన భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## సిగ్గుచేటు.. చార్మినార్ గుర్తును తొలగిస్తారా: కేటీఆర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30 :హైదరాబాద్ అంటేనే చార్మినార్. కొన్ని శతాబ్ధాలుగా ఈ నగరానికి అదో ఐకాన్ సింబల్. ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్‌కు గుర్తింపు వచ్చింది చార్మినార్‌తోనే. మరి అలాంటి అద్భుత కట్టడాన్ని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తన రాజముద్రలో ఓ చిహ్నంగా పెట్టుకున్నది. అయితే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర చిహ్నం నుంచి చార్మినార్‌ను తొలగించే ప్రయత్నాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన ఎక్స్ అకౌంట్ వేదికగా స్పందించారు. ఎవరైనా హైదరాబాద్ గురించి ఆలోచిస్తే, వాళ్ల చార్మినార్ కట్టడం గురించి ఆలోచించకుండా ఉండలేరని, ఆ మహాద్భుత నిర్మాణానికి యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద గుర్తింపునకు కావాల్సిన అర్హతలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. అలాంటి ఐకానిక్ చార్మినార్ గుర్తును.. రాష్ట్ర లోగో నుంచి తొలగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ విమర్శించారు. అనుచిత కారణాలు చూపుతూ.. లోగో నుంచి చార్మినార్ గుర్తును తీసివేయడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు.

## కన్యాకుమారిలో ప్రధాని

### రేపు సాయంత్రం వరకు ధ్యానంలోకి మోదీ



ఇయ్యాల్టి న్యూస్, ఇస్రో, మే 30 : దేశ వ్యాప్తంగా గురువారం ఏడో విడత ఎన్నికల ప్రచారానికి ఫుల్ స్టాప్ పడింది. దీంతో నేతలంతా రిలాక్స్ అవుతున్నారు. ప్రధాని మోదీ.. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు నుంచి దేశ వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేశారు. ఇక నోటిఫికేషన్ వెలువడ్డాక కూడా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. దాదాపు 200కి పైగా పబ్లిక్ మీటింగ్స్, 80 ఇంటర్వ్యూల్లో మోడీ పాల్గొన్నారు. ఇక ప్రచారాలు ముగియడంతో ధ్యానం కోసం తమిళనాడులోని కన్యాకుమారికి ప్రధాని చేరుకున్నారు. కన్యాకుమారిలోని భగవతి అమ్మన్ ఆలయంలో ప్రధాని మోడీ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గురువారం సాయంత్రం స్వామి వివేకానంద ధ్యానం మండపంలో ధ్యానం లోకి వెళ్లిన ప్రధాని రేపు జూన్ 1 సాయంత్రం వరకు ధ్యానం చేయనున్నారు. కాగా...ఎన్నికల ప్రచారం ముగిశాక ప్రధాని ఆధ్యాత్మిక యాత్రలకు శ్రీకారం చుట్టడం తెలిసిందే. దీనికి అనుగుణంగానే ఆయన గురువారం కన్యాకుమారి చేరుకుని జూన్ 1 వరకు ఉండనున్నారు. 2019లో కూడా ఎన్నికల ప్రచారం ముగియగానే కేదార్‌నాథ్‌ను సందర్శించారు. 2014లో శివాజీ ప్రతాప్‌గఢ్‌ను సందర్శించారు.

### ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ వేడుకలు



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, మే 30 : సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంబర్ పేట నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. గురువారం బతుకమ్మ కుంట, గోల్నాక , నల్లకుంట తదితర లేబర్ అడ్డాలలో నిర్వహించిన వేడుకలకు అంబర్ పేట జోన్ కన్వీనర్ జి.రాములు హాజరై... సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎల్.సోమన్న, ఎం.ధనరాజ్, బి.లక్ష్మణ్ , నరసింహ ,మాలోతు వీర్య, తిరుపతి ,డి.చెన్నయ్య , ఎన్.రాములు , నర్సిరెడ్డి ,కాశన్న, సాయిలు, శోభా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తం కుమార్ రెడ్డిపై ఆరోపణలు అవాస్తవం

### కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, మే 30 : అవాస్తవాలను వాస్తవంగా చిత్రీకరించి కాంగ్రెస్ పార్టీపై బురదల్లేందుకు బీఆర్ఎస్, బీజేపీ నేతలు కలిసి కుట్ర చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన అంబర్ పేటలో మీడియాతో మాట్లాడారు. ప్రజాక్షేత్రంలో పప్పులు ఉడకక పోవడంతో కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తున్నారన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి లాంటి ఉత్తమ వ్యక్తిపై ఉత్త ప్రకటనలు చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్ చిల్లర మాటలు ఆయన హోదాకు తగవని అన్నారు. వ్యక్తిగత ప్రచారం కోసమే బీజేపీ నాయకులు మహేశ్వర్ రెడ్డి తమ ప్రభుత్వంపై పదేపదే ఆరోపణలు చేస్తున్నారన్నారు. గత ఏడాదికి ఈ ఏడాదికి పోల్చుకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే ముందే ధాన్యం కొనుగోలు చేశామని అంతేకాకుండా తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసిన రికార్డు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఉంది అని నూతి శ్రీకాంత్ తెలిపారు..

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



## క్లాసికల్ చెస్‌లో కార్లసన్‌ను ఓడించిన ప్రజ్ఞానంద



**ఇయ్యాల్టి న్యూస్, స్పోర్ట్స్ డెస్క్, మే 30:** వరల్డ్ నెంబర్ వన్ చెస్ క్రీడాకారుడు మాగ్నస్ కార్లసన్‌పై ఇండియన్ గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద విజయం సాధించాడు. నార్వే చెస్ టోర్నమెంట్‌లో ఆ విక్టరీతో ప్రజ్ఞానంద లీడ్‌లోకి వెళ్లారు. ఇటీవల ర్యాపిడ్ లేదా ఎగ్జిబిషన్ గేమ్స్‌లో పలుమార్లు కార్లసన్‌పై ప్రజ్ఞ గెలుపొందాడు. అయితే ఈ గేమ్‌లో మూడు రౌండ్ల తర్వాత 5.5 పాయింట్లతో లీడింగ్ పొజిషన్‌లో ఉన్నాడు. ప్రజ్ఞానంద తెలుపు పావులతో మ్యాచ్ ఆడాడు. కార్లసన్‌పై విక్టరీ కొట్టడంతో టోర్నీ ఫెవరేట్ పాయింట్ల పట్టికలో అయిదో స్థానానికి పడిపోయారు. క్లాసికల్ చెస్‌ను స్లో చెస్‌గా కూడా పిలుస్తారు. క్రీడాకారులు ఒక ఎత్తు వేయడానికి తమకు కావాల్సినంత సమయాన్ని తీసుకుంటారు. కనీసం ఒక గంట సమయం కూడా తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ ఫార్మాట్‌లో గతంలో ఇద్దరి మధ్య జరిగిన మూడు మ్యాచులు డ్రాగా ముగిశాయి. మహిళల విభాగంలో ప్రజ్ఞానంద సోదరి ఆర్ వైశాలి టాప్ ప్లేస్‌లో నిలిచింది. ఆమె 5.5 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నది. అన్నా ముజిచక్‌తో జరిగిన మ్యాచ్‌ను ఆమె డ్రాగా ముగించుకున్నది.

## ప్రజా దీవెనలతో మళ్లీ మా ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది

### సీఎం జగన్



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ , మే 30:** గత ఎన్నికల్లో ఘన విజయం సాధించిన వైసీపీ ఇదే రోజున మే 30 ఏపీలో అధికారంలోకి వచ్చింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సీఎం జగన్ సోషల్ మీడియాలో స్పందించారు. దేవుడి దయ, ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో సరిగ్గా ఐదేళ్ల కిందట ఇదే రోజున తమ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా ప్రతి ఒక్కరికీ మంచి చేశామని తెలిపారు. ప్రజలందరి దీవెనలతో మళ్లీ ఏర్పాటు కానున్న తమ ప్రభుత్వం ఇదే మంచిని కొనసాగిస్తుందని, సమగ్రాభివృద్ధి దిశగా మరిన్ని అడుగులు ముందుకేస్తుందని స్పష్టం చేశారు.

## కేసీఆర్ ఇది చూడు... ఈ పడిగాపుల పాపం నీదే!: కాంగ్రెస్ ఎదురుదాడి




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30:** విత్తనాల కోసం రైతులు పడిగాపులు పడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ తిప్పికొట్టింది. ఈ పాపం మీదేనంటూ విత్తనాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారంటూ 11 నెలల క్రితం ఓ మీడియా సంస్థ ప్రచురించిన స్క్రీన్‌షాట్‌ను కాంగ్రెస్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. అధికారం చేతిలో ఉందని కన్నుమిన్ను కానకుండా ప్రవర్తించి, అన్ని వ్యవస్థలను, మరీ ముఖ్యంగా మీడియాను మేనేజ్ చేసి పదేండ్లు జనం పడే బాధలను తొక్కిపెట్టారని ఆ ఫోటోకు రాసుకొచ్చింది. ఇప్పుడు ప్రజాపాలన రాగానే పదేండ్ల పనితనం ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని తెలిపింది. కట్టిన కాళేశ్వరం నుంచి మొదలుపెడితే ఎటుచూసినా తప్పులేనని, కేసీఆర్ పదేండ్ల పాపాన్ని తమపై రుద్దే దుర్మార్గానికి తెగబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ రోజులు మళ్లీ రావడం కాదు.. మీ రాక్షస పాలనకు రోజులు దగ్గరపడి మీ కారు మూలకు పడిందన్న విషయం మళ్లీ గుర్తు చేయాలా మీ గులాబీలకు.. అని ప్రశ్నించింది. కాగా, గురువారం నాటి 'నమస్తే తెలంగాణ' దినపత్రిక మొదటి పేజీలో ఆదిలాబాద్‌లో విత్తనాల కోసం రైతులు క్యూలో నిల్చున్న ఫోటోను ప్రచురించింది. దానికి కౌంటర్‌గా కాంగ్రెస్ ఇలా ఎక్స్‌లో 11 నెలల క్రితం అదే ఆదిలాబాద్‌లో పత్తి విత్తనాల కోసం రైతులు క్యూలో నిల్చున్న ఫొటోను షేర్ చేసి బీఆర్ఎస్‌పై విరుచుపడింది.

## హైదరాబాదులో చంద్రబాబును కలిసిన పిన్నెల్లి బాధితుడు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30:** మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బాధితుడు నోముల మాణిక్యాలరావు టీడీపీ అధినేత నారా చంద్రబాబును కలిశారు. హైదరాబాద్ లో గురువారం చంద్రబాబును కలిసిన మాణిక్యాలరావు... పిన్నెల్లి సోదరుల అరాచకాన్ని బయటపెట్టాక తనకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పిన్నెల్లి సోదరుల అరాచకాలపై మీడియాతో మాట్లాడడం, పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడం వంటి పరిణామాల తర్వాత తనపై మరింత కక్షగట్టారని వివరించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్యే సోదరుడు తనను, తన కుటుంబాన్ని అంతమొందించేందుకు ప్రైవేటు సైన్యాన్ని ఉసిగొల్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణభయంతో ప్రస్తుతం హైదరాబాద్ లో తలదాచుకున్నానని, ఈ విషయంలో రాష్ట్ర డీజీపీకి కూడా మొరపెట్టుకున్నానని చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు స్పందిస్తూ... ధైర్యంగా ఉండాలని సూచించారు. పార్టీ పూర్తి అండగా ఉంటుందనిభరోసా చ్చిన చంద్రబాబు...మాణిక్యాలరావు పోరాటాన్ని అభినందించారు.

## కూల్ కబర్...రెండు రోజుల ముందుగానే....కేరళను ముద్దాడిన రుతుపవనాలు..




**ఇయ్యాల్టి న్యూస్, ఐఎండీ, మే 30:** భానుడి భగభగలతో అల్లాడుతున్న దేశ ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కూల్ కబర్ చెప్పింది. కేరళలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లు గురువారం ప్రకటించింది. వాస్తవానికి జూన్ 1న నైరుతి రుతుపవనాలు కేరళను తాకాల్సి ఉండగా ఈసారి రెండు రోజులు ముందుగానే ప్రవేశించాయని తెలిపింది. కేరళతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నట్లు పేర్కొంది. 'బంగాళాఖాతంలో రుతుపవనాలు చాలా చురుకుగా కదులుతున్నాయి. రెమాల్ తుపాను కారణంగా ఈ ప్రాంతమంతా రుతుపవనాలు విస్తరించాయి. ఈశాన్య రాష్ట్రాల్లో రెండు రోజులుగా అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే కేరళలోకి నైరుతి రుతుపవనాల ప్రవేశాన్ని సూచించే ప్రమాణాలన్నీ సరిపోలాయి' అని భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ ఎం. మొహాపాత్ర తెలిపారు. ఏటా మే 10వ తేదీ తర్వాత 14 కేంద్రాలకుగాను 60 శాతం కేంద్రాల్లో వరుసగా రెండు రోజులపాటు 2.5 మిల్లీమీటర్ల చొప్పున వర్షం కురిస్తే కేరళలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయని ఐఎండీ ప్రకటిస్తుంది. మినికోయ్, అమిని, తిరువనంతపురం, పునలూర్, కొల్లాం, అలప్పుజా, కొట్టాయం, కొచ్చి, త్రిసూర్, కోజికోడ్, తాలస్సెరి, కన్నూర్, కుడులు, మంగళూరు కేంద్రాల్లో వర్షం కురిసిన రెండో రోజున నైరుతి రాకను ధ్రువీకరిస్తుంది. అయితే నైరుతి ప్రవేశించాలంటే గాలి నైరుతి దిశలో వీస్తుండటంతోపాటు ఔట్ గోయింగ్ లాంగ్ వేవ్ రేడియేషన్ (ఓఎల్ ఆర్) తక్కువగా ఉండాలి. అంతరిక్షంలోకి వాతావరణం విడుదల చేసే మొత్తం రేడియేషన్ నే ఓఎల్ ఆర్ గా పేర్కొంటారు.ఈ ఏడాది దేశమంతా సాధారణంకన్నా ఎక్కువ వర్షాలు కురుస్తాయని ఐఎండీ ఇప్పటికే ప్రకటించింది. మొత్తమీద 106 శాతం మేర వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏప్రిల్ 15న విడుదల చేసిన వాతావరణ అంచనాల్లో తెలిపింది. ఇప్పుడు కేరళలోకి నైరుతి ప్రవేశించడంతో రుతుపవనాలు క్రమంగా ఉత్తరం వైపు కదలనున్నాయి. దీనివల్ల ఎండ వేడితో అల్లాడుతున్న ఉత్తరాది ప్రాంతాలకు వర్షాలతో ఉపశమనం లభించనుంది.కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం దేశంలో 51 శాతం పంటల సాగు వర్షాలపైనే ఆధారపడి ఉంది. దేశంలో మొత్తం లభించే పంటల దిగుబడిలో ఇది 40 శాతం. అలాగే దేశ జనాభాలో 47 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడటంతో విస్తారంగా వర్షాలు కురవడం పల్లెల ఆర్థిక ప్రగతికి ఎంతో ముఖ్యం.

## రాజేంద్రనగర్ పీఎస్ పరిధిలో రూ.20లక్షల విలువైన డ్రగ్స్ పట్టివేత



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30:** ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్‌ను గుట్టు చప్పుడు కాకుండా తీసుకువచ్చి ఈ వెంట్ నిర్వా హకులతో పాటు ఐటీ ఉద్యోగులకు అమ్మకాలు చేస్తున్న ముఠాను శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన తృప్తి ప్రభాకర్ హోకం(21), మధ్య ప్రదేశ్‌కు చెందిన అనుభవ్ సక్సేనా (24) హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఈవెంట్ నిర్వాహకులకు డ్రగ్స్‌ను విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు బండ్లగూడ జాగీర్ సన్‌సిటీ మోర్ సూపర్ మార్కెట్ వద్ద వారిని అదుపులోకి తీసుకుని 270 గ్రాముల ఎండీఎంఏ మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.20లక్షల వరకు ఉంటుందని తెలిపారు. వారిని విచారించగా చంద్రపూర్ కు చెందిన సాబర్ అనే వ్యక్తి నుంచి కొరియర్ ద్వారా తీసుకువచ్చి ఇక్కడ విక్రయిస్తున్నట్లు వారు తెలిపారు. ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## పట్టువదలని విక్రమార్కుడు...పదో తరగతి పది సార్లు రాసి పాసైండు..

### బ్యాండు బాజాతో ఊరేగించి గ్రాండ్ వెల్ కమ్ చెప్పిండ్రు ..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30:** పదో తరగతి వరకు స్కూల్లో ప్రతి ఏడాది ప్రమోషన్ పొందుతుంటారు. అయితే ఇంటర్ చదవాలంటే పదో తరగతికి విద్యాశాఖ నిర్వహించే పరీక్షలు తప్పని సరిగా ఉత్తీర్ణులవ్వాలి. అయితే ఇలాంటి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు కొందరు ఫెయిల్ అవుతున్నారు. ఇలా చాలామంది ఫెయిల్ అయితే ఆత్మహత్య చేసుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిలిస్తున్నారు కొందరు. ఇది ఇలా ఉండగా ఇలాంటి వారికి తాజాగా మహారాష్ట్రకు చెందిన కృష్ణ నామ్ దేవ్ ముండే యువకుడి జర్నీ చూస్తే ఖచ్చితంగా స్ఫూర్తి పొందుతారు... అసలు ఏం జరిగిందంటే... పట్టువదలని విక్రమార్కుడన్న పేరును మరో యాంగిల్‌లో చూపించాడు ఓ మహారాష్ట్ర విద్యార్థి. మహారాష్ట్ర బీడ్‌కు చెందిన కృష్ణ నామ్‌దేవ్ ముండే 2018నుంచి పది సార్లు పదో తరగతి పరీక్షలు రాసి తాజాగా ఉత్తీర్ణత సాధించాడు. కృష్ణ పదో ప్రయత్నంలో పదో తరగతి తరగతి పాసైన సందర్భంగా గ్రామస్తులు అతడిని డప్పు వాయిద్యాల మధ్య ఊరేగించి వేడుక చేశారు. ఊరంతా అందరికి చక్కెర తీపి చేశారు. స్థానిక ఆలయాల్లో కొబ్బరికాయలు కొట్టారు. బాణసంచా కాల్చారు. ఇప్పుడీ ఊరేగింపు వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.మహారాష్ట్రకు చెందిన కృష్ణ 2018లో మొదటిసారి పదవ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయ్యాడు. ఆ తర్వాత ప్రతి సంవత్సరం నిర్వహించే రెండుసార్లు పరీక్షలలో హాజరవుతున్న కానీ వరుసగా తొమ్మిది సార్లు ఫెయిల్ అవుతూ వచ్చాడు. అయినా కానీ కృష్ణ ఓ పట్టువదలని విక్రమార్కుడిలా పదోసారి తన ప్రయత్నాన్ని చేస్తూ విజయాన్ని సాధించాడు. పదవసారి రాసిన పరీక్షలలో కృష్ణ పదవ తరగతి ఉత్తీర్ణత సాధించాడు. అయితే అతడి పదవ తరగతి ఉత్తీర్ణతను గ్రామ ప్రజలు అంత సులువుగా పక్కన తీసి పడేయలేదు. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తిని గ్రామస్తులందరూ భుజాలపై ఎత్తుకొని బ్యాండ్ మేళంతో పటాకులు కాలుస్తూ గ్రామంలోని వీధుల్లో ఊరేగిస్తూ వేడుకలు చేసుకున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## ప్రజారోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం:హరీశ్‌రావు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30:** నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో పనులు చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం 3 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం బాధాకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్(ట్విటర్) వేదికగా తెలిపారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ తదితర 78 విభాగాల్లో పనిచేస్తున్న 17,541 మంది జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీరిలో వైద్యులు, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, నర్సులు, అకౌంటెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లు నిర్వహిస్తున్నారని చెప్పారు. వైద్య సిబ్బందికి నెలలుగా జీతాలు చెల్లించకపోవడం ప్రజారోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని ఎద్దేవా చేశారు.

## భార్యపై భర్త అమానుషం ...పాలు విరిగాయని ప్రాణం పోతట్టు కొట్టిండు...



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30:** పాలు విరిగిపోయినందుకు కోపంతో ఊగిపోయిన భర్త పైపుతో భార్యను చితకబాదాడు. అతడికి తల్లి, సోదరి కూడా తోడయ్యారు. ఈ ఘటనలో ఆమె తీవ్రంగా గాయపడింది. హైదరాబాద్ మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిందీ ఘటన. పోలీసుల కథనం ప్రకారం.. సనత్‌నగర్ అల్లాఉద్దీన్‌కోఠికి చెందిన హీనాబేగం (28)కి ఎల్లారెడ్డిగూడకు చెందిన హుస్సేన్ (42)తో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. పెళ్లి సమయంలో కట్నం తీసుకున్నప్పటికీ అదనపు కట్నం కావాలంటూ హీనాబేగంను భర్త, అత్త అఫ్రోజ్ బేగం, ఆడపడుచు సోని, మరిదిలు తబ్రేజ్, అయూబ్ నిత్యం శారీరకంగా, మానసికంగా వేధించసాగారు. ఈ క్రమంలో తాజాగా హీనాబేగం పాలు మరగబెడుతున్న సమయంలో అవి విరిగిపోయాయి. దీనిని సాకుగా తీసుకుని అందరూ కలిసి అకారణంగా పాలు విరగ్గొట్టావని మండిపడుతూ పైపుతో ఆమెపై దాడిచేశారు. దీంతో ఆమె స్పృహతప్పి పడిపోయింది. ఆ వెంటనే అత్తమామలకు ఫోన్ చేసిన హుస్సేన్.. హీనా చనిపోయిందని, వెంటనే రావాలని చెప్పాడు. వారొచ్చి తీవ్రగాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న కుమార్తెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. వారి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఏబీ వెంకటేశ్వరరావుకు హైకోర్టులో భారీ ఊరట



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30:** ఏబీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. క్యాట్ (కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్) ఉత్తర్వులను సస్పెండ్ చేసేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. వెంకటేశ్వరరావుపై సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ ఇటీవల క్యాట్ ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వులను నిలిపివేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ వేసింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. క్యాట్ ఉత్తర్వులను నిలుపుదల చేసేందుకు నిరాకరించింది.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# ఐదో రోజూ నష్టాల్లోనే సూచీలు.. 74వేల దిగువకు

**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, మే 30:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు సమీపిస్తున్న నేపథ్యంలో మదుపర్లు అమ్మకాల వైపు మొగ్గు చూపడం ఇందుకు కారణం. దీంతో సూచీలు వరుసగా ఐదో రోజూ నష్టపోయాయి. సెన్ దిగువసెక్స్ 74 వేల దిగువకు, నిఫ్టీ 22,500కు చేరాయి. సెన్సెక్స్ ఉదయం 74,365.88 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,502.90) నష్టాల్లో చూపు. ఆద్యంతం నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 73,668.73 పాయిట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 617.30 పాయింట్ల నష్టంతో 73,885.60 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 216.30 పాయింట్లు కోల్పోయింది 22,488.65 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.31గా ఉంది.






## భర్తను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న మాజీ మిస్ వైజాగ్.. ఆడిషన్ పేరుతో అలాంటి పనులు



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30:** లైంగిక వాంఛలతో రగిలిపోతున్న తన భర్త అరాచకాలకు ఎందరో అమ్మాయిలు మోసపోతున్నారంటూ విశాఖలో ఆందోళన చేస్తోంది మాజీ మిస్ వైజాగ్ నక్షత్ర. తన భర్త త్రిపురనేని సాయి వెంకట తేజ మరో స్త్రీతో ఉండగా రెడ్ హ్యాండెడ్?గా పట్టుకుంది. తనకి విడాకులు ఇవ్వకుండా వేరే అమ్మాయిని పెళ్లి చేసుకున్న తేజపై అనేక అరోపణలు చేస్తోంది. అదే సమయంలో తమ విడాకుల వ్యవహారం కోర్టులో ఉందని, ప్రస్తుతం ఉన్న అమ్మాయి ఆడిషన్ కోసం మాత్రమే వచ్చిందని అంటున్నారు భర్త తేజ. ఈ వ్యవహారం ప్రస్తుతం పోలీస్ స్టేషన్?కు చేరింది. విశాఖ దాసపల్లా హిల్స్?లోని ఒక అపార్ట్మెంట్ దగ్గరకు చేరుకున్న నక్షత్ర నేరుగా తన భర్త ఉంటున్న ఫ్లాట్?కు వెళ్ళింది. అక్కడ మరొక అమ్మాయితో తన భర్త ఉండడాన్ని గుర్తించింది. నేరుగా ఆ అమ్మాయిపై దాడికి దిగింది. పోలీసులకు సమాచారం అందడంతో పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. దాంతో ఫ్లాట్?లో ఉన్న అమ్మాయిని పోలీసులు స్టేషన్?కు తరలించారు. నక్షత్ర 2012లో మిస్ వైజాగ్?గా ఎంపికైంది. ఆ తర్వాత సినిమా ప్రయత్నాలు చేసింది. ఆ సమయంలో అదే సినీ రంగంలో ఉన్న త్రిపురానేని సాయి వెంకట తేజతో పరిచయం ఏర్పడింది. అదికాస్త వివాహానికి దారితీసింది. 2013 లో నక్షత్రను సాయి వెంకట తేజకు పెళ్లిచేసుకున్నాడు. వీరికి ఏడేళ్ల పాప కూడా ఉంది. అయితే పెళ్ళైన కొన్నాళ్ళు బాగానే ఉన్న తేజ.. ఆ తర్వాత తనలోని లైంగిక వాంఛలను బయటకు చెప్పాడు. తాను అందంగా ఉన్నానని చాలా మంది అమ్మాయిలు తనతో శారీరక సంబంధాలను, లైంగిక వాంఛలకు ఇష్టపడతూ ఉన్నారని నేరుగా తనకే చెప్పారని చెప్తోంది భార్య నక్షత్ర. అలా 2020 లో గొడవలు పెద్దవై కోర్టు దాకా వెళ్ళింది వీరి వ్యవహారం. విడాకులు రాకుండానే వేరే యువతితో ఉన్నారంటూ ఆ ఇంటికి వెళ్లి రెడ్ హ్యాండెడ్ గా పట్టించింది నక్షత్ర. దీంతో ఈ వ్యవహారం పెద్ద గొడవకు దారి తీసింది.

## ఒకరంటే ఒకరికి ప్రాణం.. పెళ్లికి నో చెప్పిన పెద్దలు.. కానీ ...



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30:** వారిద్దరూ మనసుపడ్డారు.. కొంతకాలం నుంచి ఒకరినొకరు ప్రాణానికి ప్రాణంగా ప్రేమించుకున్నారు. ఒకరంటే ఒకరికి ప్రాణంగా.. జీవితాంతం కలిసుండాలని కలలు కన్నారు.. పెద్దలను ఎలాగైన ఒప్పించి పెళ్లిచేసుకోవాలని నిర్ణయించుకున్నారు.. ఇద్దరూ.. కలిసి ఇదే విషయాన్ని తమ తమ ఇళ్లల్లో చెప్పారు. కానీ.. పెద్దలు మాత్రం వారి ప్రేమను ఖండించారు.. పెళ్లికి ఇరు కుటుంబాల పెద్దలు నిరాకరించారు.. పెద్దల నిర్ణయంతో మనస్థాపం చెందిన ప్రేమికులు దారుణ నిర్ణయం తీసుకున్నారు. చనిపోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో యువతి గొంతుకోసి యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడు.. ఈ ఘటనలో యువతి మరణించగా.. యువకుడు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు.. ఈ షాకింగ్ ఘటన ఏలూరు సత్రంపాడులో చోటుచేసుకుంది.
వివరాల ప్రకారం.. ఏలూరుకు చెందిన యువతి రత్న గ్రేస్, ముసునూరుకు చెందిన యువకుడు యేసు రత్నం.. ఇద్దరూ కొంతకాలం నుంచి ప్రేమించుకుంటున్నారు. ఇదే విషయాన్ని ఇద్దరూ వారి వారి ఇళ్లలో చెప్పగా.. ఇరు కుటుంబాలు ప్రేమ పెళ్లికి నిరాకరించాయి. దీంతో ఇద్దరూ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. ఈ క్రమంలో ఏలూరు సత్రంపాడు సాయిబాబా టెంపుల్ వద్ద రత్నపై యేసురత్నం కత్తితో దాడి చేసి చంపాడు.. అనంతరం పీక కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటనలో యువతి మృతి చెందగా.. యువకుడు పరిస్థితి విషమంగా మారింది. రక్తపుమడుగులో పడి ఉన్న యేసురత్నంను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా.. యువతి ఓ ప్రైవేట్ కాలేజీలో ఫ్యాకల్టీగా పని చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. యువతి మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తండ్రిపై కొడుకు దారుణం..ఆస్తి కోసం ఎంతటి దారుణానికి ఒడిగట్టాడంటే..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30 :** పెంచిన తండ్రిని నానా ఇబ్బందులకు గురిచేసిన కొడుకు ఒక రూములో బంధించాడు. బంగారము, వెండి వస్తువులు బలవంతంగా తీసుకోవడమే కాకుండా బలవంతంగా వ్యవసాయ పొలం రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఈ నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే.. కొమురవెల్లి శ్రీనివాస్ తండ్రి ముత్యాలు వయస్సు 52 సంవత్సరాలు. సీసీ నగర్ సికింద్రాబాద్ కొమురవెల్లి కనకలక్ష్మి భరత శ్రీనివాస్, 47 సంవత్సరాలు, సీసీ నగర్ సికింద్రాబాద్‌లో నివాసముంటున్నాడు. కొమురవెల్లి ముత్తయ్య తండ్రి బాలయ్య వయస్సు 68 సంవత్సరాలు. చిన్నకోడూర్ మండలంలో నివాసముంటున్నాడు. ఆయనకు పిల్లలు లేనందున తన అన్న కొడుకు శ్రీనివాసును చిన్నప్పటి నుండి పెంచుకొని వివాహం కూడా చేశాడు. తదుపరి భార్య చనిపోయినందున హైదరాబాదు నుండి తన స్వగ్రామం రామంచకు వచ్చి ఇంటి వద్ద ఉంటున్నాడు. ఒంటరిగా జీవనం కొనసాగిస్తున్నడు. తోడు కావాలని పెళ్లి చేసుకోవాలని ప్రయత్నించగా విషయం తెలిసిన పెంపుడు కొడుకు శ్రీనివాస్ కారులో వచ్చి ముత్తయ్యను బెదిరించాడు. బీరువా తాళాలు లాక్కొని అందులో ఉన్న బంగారు, వెండి వస్తువులు, నగదు డబ్బులు బలవంతంగా తీసుకున్నాడు. ముత్తయ్యను కారులో ఎక్కించుకొని సికింద్రాబాద్‌లోని సీసీ నగర్ తీసుకొని వెళ్లాడు. తన ఇంట్లో ఉన్న ఒక రూమ్‌లో బంధించాడు. పుల్లూరు గ్రామంలో ముత్తయ్య పేరుపై ఉన్న ఒక ఎకరం వ్యవసాయ పొలమును డాక్యుమెంట్ తయారు చేయించాడు. సిద్దిపేట తహసిల్దార్ ఆఫీసులో పెంపుడు కొడుకు శ్రీనివాస్ పేరుపైన రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అదే కారులో ముత్తయ్యను తీసుకొని వెళ్లి మళ్లీ రూమ్‌లో బంధించి నానా ఇబ్బందులకు, చిత్రహింసలకు గురి చేసాడు. ముత్తయ్య బాధలు భరించలేక ఎట్టకేలకు తప్పించుకొని వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి చిన్నకోడూరు పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశాడు. తండ్రి ముత్తయ్య వద్దనుండి బలవంతంగా తీసుకొని వెళ్ళిన బంగారు, వెండి వస్తువులు, నగదు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. నిందితుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

## అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై ఈడీకి నోటీసులు



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , మే 30:** ఢిల్లీ లిక్క పాలసీ కేసులో బెయిల్ కోరుతూ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ రౌస్ అవెన్యూ కోర్టు గురువారం విచారణకు స్వీకరించింది. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు నోటీసులు జారీ చేసింది. బెయిల్‌పై స్పందన కోర్టు విచారణను జూన్ ఒకటో తేదీకి వాయిదా వేసింది. సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసిన విషయం తెలిసిందే. మధ్యంతర బెయిల్ గడువు జూన్ ఒకటితో ముగియనున్నది. ఆయనను కోర్టు జూన్ 2న తీహార్ జైలులో లొంగిపోవాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది.
అయితే, వైద్య పరీక్షలు చేయించుకునేందుకు ఆయన రెగ్యులర్ బెయిల్‌తో పాటు ఏడువారాల పాటు మధ్యంతర బెయిల్‌ను కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి కావేరి బవేజా విచారణకు స్వీకరించారు. అయితే, మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని ఆయన సుప్రీంకోర్టు ఆశ్రయించారు. అత్యవసరంగా పిటిషన్‌ను విచారించాలని కోరగా.. ఇందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ క్రమంలో ఆయన రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. ఆకస్మికంగా బరువు తగ్గడంతో పాటు కీటోన్ స్థాయిలు అధికంగా ఉన్నందున పీఈటీ-సీటీ స్కాన్‌తో పాటు పలు వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను కోరారు.

## సార్వత్రిక ఎన్నికలు.. బ్రిటన్ పార్లమెంట్ రద్దు



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30:** బ్రిటన్‌లో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. జులై 4న ముందస్తు ఎన్నికలకు వెళ్లనున్నట్లు ఆ దేశ ప్రధాన మంత్రి రిషి సునాక్ ఇటీవలే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ముందు బ్రిటన్ పార్లమెంట్ రద్దైంది . ఎన్నికల షెడ్యూల్‌కు అనుగుణంగా పార్లమెంట్‌ను గురువారం రద్దు చేశారు. ఇక బ్రిటన్ పార్లమెంట్‌లో మొత్తం 650 మంది సభ్యులు ఉన్న విషయం తెలిసిందే. పార్లమెంట్ రద్దుతో ఐదు వారాల ఎన్నికల ప్రచారం నేటి నుంచి అధికారికంగా ప్రారంభమైంది. జులై 4న బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. గత 14 ఏళ్లుగా బ్రిటన్‌లో కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉంది. రెండేళ్ల క్రితం ఆ దేశ ప్రధానిగా భారత సంతతికి చెందిన రిషి సునాక్ బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారు. అయితే, ప్రధానిగా సునాక్ తీసుకున్న నిర్ణయాలపై సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు జరగబోయే ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. ఈ ఎన్నికల్లో అధికార కన్జర్వేటివ్ పార్టీ కి ఓటమి ఖాయమంటూ అత్యధిక ఒపీనియన్ పోల్స్ అంచనా వేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో విపక్ష లేబర్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని అంచనాలు వెలువడుతున్నాయి.

## అప్పగింతల వేళ పెండ్లి పిల్ల ఎక్కి ఎక్కి ఏడుపు....నెట్టింట 2కోట్ల మందికి పైగా ఓదార్పు..! విషయం ఏందంటే..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30:** పెళ్లికి సంబంధించిన ఫన్నీ వీడియోలు సోషల్ మీడియాలో అనేకం వైరల్ అవుతుంటాయి. అయితే కూడా ఒక ఆసక్తికరమైన వీడియో వైరల్ అవుతోంది. పెళ్లి తంతూ పూర్తై వధువుకు అప్పగింతలు అవుతున్న వేళ జరిగిన సన్నివేశానికి అందరూ ఆశ్చర్యపోవాల్సి వచ్చింది. పుట్టింట్లో వధువుకు వీడ్కోలు సమయంలో అమ్మాయిలు తమ తల్లిదండ్రులు,తోబుట్టువులను పట్టుకుని ఏడుస్తూ అత్తవారింటికి బయల్దేరుతారు. వారు భావోద్వేగానికి గురైనప్పుడు, వారు తమ సన్నిహితులను పట్టుకుని మరింత రోధిస్తారు. ఇక్కడ కూడా అలాగే, వీడ్కోలు సమయంలో ఒక అమ్మాయి కుక్కను పట్టుకుని ఏడుస్తూ కనిపించింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట విపరీతంగా వైరల్ అవుతోంది. పెంపుడు జంతువుల పట్ల తమ యజమానులు ఎంతో ప్రేమను చూపిస్తుంటారు. ఎక్కువ మంది వారి ఇళ్లల్లో కుక్క, పిల్లి వంటివి పెంచుకుంటారు. ఇంటిల్లిపాది వాటితో ఎక్కువ అటాచ్ అవుతారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో, ఒక అమ్మాయి తన పెళ్లి అనంతరం అత్తవారింటికి బయలుదేరినప్పుడు ఇంట్లోని పెంపుడు కుక్కను పట్టుకుని ఏడవడం ప్రారంభించింది. వైరల్ వీడియోలో పెళ్లి కూతురు ముస్తాబులో ఉన్న వధువు కారులో కూర్చుని ఉంది. ఒడిలో తమ పెంపుడు కుక్కను పట్టుకుని వెక్కి వెక్కి ఏడుస్తోంది. ఇదంతా అక్కడున్న వారు వీడియో తీయగా, ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన ప్రతి ఒక్కరూ ఆ అమ్మాయి తమ పెంపుడు కుక్కతో ఉన్న అనుబంధాన్ని ప్రశంసిస్తున్నారు. జంతువులను ప్రేమించే వారు మాత్రమే ఈ బాధను అర్థం చేసుకోగలరని సోషల్ మీడియా వినియోగదారు ఒకరు రాశారు. ఆ కుక్కను తనతో పాటే తీసుకెళ్లవచ్చునని కొందరు అంటున్నారు.

## ఫస్ట్‌నైట్ రోజున పెండ్లి పిల్లకు కడుపునొప్పి.. ఆస్పత్రికి తీసుకెళ్లగా పెండ్లి పిలగాడు షాక్ .!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30:** పెళ్లయిన రెండు రోజులకే ఓ యువతి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయం తెలుసుకుని వరుడి కుటుంబం దెబ్బకు షాక్ అయింది. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని ధామ్‌నోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న గ్రామంలో చోటు చేసుకుంది. సదరు యువతిని ప్రసవం గురించి అత్తమామలు ప్రశ్నించగా, తనకు పరిచయస్తుడైన ఒకడు పెళ్లి పేరుతో తనపై పలుమార్లు అత్యాచారం చేసి మోసం చేశాడని చెప్పుకొచ్చింది. విషయం వెలుగులోకి వచ్చిన వెంటనే పోలీసులు నిందితుడు సరాయ్ గ్రామానికి చెందిన సునీల్ బాఘెల్‌గా గుర్తించి అరెస్ట్ చేశారు. ధామనోడ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సదరు యువతికి మే 20న వివాహం అయితే.. రెండు రోజుల తర్వాత మే 22 తెల్లవారుజామున ఆమెకు విపరీతమైన కడుపునొప్పి వచ్చింది. ఆమె భర్త వెంటనే ఆమెను ధామ్‌నోడ్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తీసుకెళ్లగా, ఆమె నిండు గర్భిణి అని వైద్యులు వెల్లడించారు. షాక్ తిన్న వరుడి కుటుంబీకులు యువతిని ప్రశ్నించారు. నెలల తరబడి దాచిపెట్టిన అత్యాచారం, మోసం అనే భయంకరమైన నిజాన్ని బయటపెట్టింది.

## జూన్ 1న సరికొత్త రికార్డు సృష్టించాలి...వారణాసి ఓటర్లకు ప్రధాని మోదీ వినతి



**ఇయ్యాల్టి న్యూస్, వారణాసి, మే 30:** జూన్ 1న జరిగే లోక్‌సభ ఎన్నికల ఏడో దశ పోలింగ్‌కు ముందు ప్రధాని నరేంద్ర మోదీ వారణాసి ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. తన దృష్టిలో కాశీ నగరం భక్తి, శక్తి, వియోగానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రపంచానికి సాంస్కృతిక రాజధాని అని వీడియో సందేశంలో పేర్కొన్నారు.
కాశీ ప్రతినిధిగా బాబా విశ్వనాథ్‌తో పాటు కాశీ వాసులు ఆశీస్సులు కోరుతున్నానని చెప్పారు. ఈసారి కాశీ ఎన్నికలు నవకాశీ ఏర్పాటు కోసమే కాదని, అభివృద్ధి చెందిన భారత్ ఆవిష్కరణకు కీలకమని అన్నారు. జూన్ 1న కాశీ ప్రజలు నూతన రికార్డును నెలకొల్పాలని కోరారు. గత పదేండ్లుగా కాశీ సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా వర్ధిల్లుతున్నదని చెప్పారు. నా నామినేషన్ రోజున ఇక్కడి యువత ఉత్సాహం చూశానని, ఇప్పుడు ఇదే ఉత్సాహం ప్రతి బూత్‌లోనూ కనిపించాలని తాను కోరుకుంటున్నానని తెలిపారు.

## ఒడిషాలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం:రాహుల్ గాంధీ



**ఇయ్యాల్టి న్యూస్, ఒడిషా, మే 30:** ఒడిషాలో బీజేపీ, బేజీడీ రెండూ ఒక్కటేనన్నారు రాహుల్ గాంధీ. బాలసోర్ లో మాట్లాడిన రాహుల్....ఒడిషాలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగా ణలో ఒక్కటిగా ఉన్న బీజేపీ , బీఆర్ఎస్ ను ఓడించి...ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేశామన్నారు. కేసీఆర్ బీజేపీ కోసం పనిచేసేవారని ఆరోపించారు. బీజేపీ , బీఆర్ఎస్ లకు వ్యతిరేకంగా నిలబ డి..పోరాడి తెలంగాణలో ప్రజల ప్రభుత్వం ఏర్పాటు చేశామన్నారు రాహుల్. ఒడిషాలోనూ ఒక్కటిగా ఉన్న బీజేపీ, బీజేడీ ఓడించి... ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు రాహుల్ గాంధీ. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని నాశనం చేసేందుకు బీజేపీ, దాని మిత్ర పక్షాలు ఒక్కటయ్యాయని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భూమిప ఉన్న ఏ శక్తి రాజ్యాంగాన్ని నాశం చేయలేదు.మీరు శక్తులన్నింటికి ఉపయోగించినా రాజ్యాంగాన్ని తాకలేరని బీజేపీని ఉద్దేశించి రాహుల్ గాంధీ అన్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
చూసి మురిసిపోవాలే
శుక్రవారం 31, మే 2024


# హిమాలయాల బాటపట్టిన సౌత్ సూపర్ స్టార్ రజనీకాంత్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 30:సౌత్ సూపర్‌స్టార్ రజనీకాంత్ లో ఆధ్యాత్మిక భావాలు చాలా ఎక్కువనే విషయం అందరికీ తెలిసిందే. ఆయన మాటల్లో కూడా తాత్వికత కనిపిస్తుంది. మానసిక ప్రశాంతత కోసం ఆయన ఏటా హిమాలయాలను సందర్శిస్తుంటారు. అక్కడి సుందరమైన ప్రకృతిలో కొద్ది రోజులు గడుపుతారు. తన సినిమాల విడుదలకు ముందు హిమాలయా యాత్ర చేయడం రజనీకాంత్ ఆనవాయితీగా పెట్టుకున్నారు. ఇక తాజాగా మరోసారి హిమాలయాల బాటపట్టారు ఈ సౌత్ సూపర్ స్టార్. యాత్రలో భాగంగా చెన్నై నుంచి ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా డెహ్రాడూన్ ఎయిర్‌పోర్ట్‌లో తన ఆధ్యాత్మిక యాత్ర గురించి మాట్లాడారు. 'ఆధ్యాత్మిక యాత్ర చాలా ముఖ్యం. ఏటా నేను హిమాలయాలకు వెళ్తుంటా. వెళ్లిన ప్రతిసారీ కొత్త అనుభూతి కలుగుతుంది. ఈ సారి కూడా కొత్త అనుభవాలు పొందుతానని నేను నమ్ముతున్నాను' అని రజనీకాంత్ అన్నారు. ప్రపంచమంతటా ఆధ్యాత్మికత భావం అవసరమని ఈ సందర్భంగా సూపర్ స్టార్ అన్నారు. ఆధ్యాత్మికత అంటే శాంతి, ప్రశాంతత, భగవంతునిపై విశ్వాసమని పేర్కొన్నారు. చార్‌ధామ్ యాత్రలో భాగమైన బద్రినాథ్, కేదార్‌నాథ్ ఆలయాలను సందర్శించనున్నట్లు చెప్పారు.

## ట్రెండీ వేర్ లో నేహా శెట్టి.. అందాలతో 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' బ్యూటీ కనువిందు



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 30: క్యూట్ బ్యూటీ నేహా శెట్టి అదిరిపోయే ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ట్రెండీ వేర్ లో అందాలతో కనువిందు చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.



## అందరూ చేస్తున్నారు నేను ఎందుకు చేయొద్దు :ఆర్జీవీ

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 30:ఒకప్పుడు తన సినిమాలతో సెన్సేషన్ సృష్టించిన ఆర్జీవీ ఇప్పుడు తన ట్వీట్స్ తో సృష్టిస్తున్నాడు. ప్రతిదీ కొత్తగా ట్రై చేసే ఆర్జీవీ తాజాగా వేసిన ట్వీట్ వైరల్ అవుతుంది. ఇటీవల పాత సినిమాలు అన్ని రీ రిలీజ్ లు చేస్తున్న సంగతి తెలిసిందే. కొన్ని రోజుల క్రితం వరకు స్టార్ హీరోల సినిమాలు, బిగ్గెస్ట్ హిట్ సినిమాలు రీ రిలీజ్ చేశారు. రాను రాను ఫ్లాప్ సినిమాలు కూడా రీ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల రీ రిలీజ్ అయ్యే సినిమాలపై విమర్శలు కూడా వస్తున్నాయి. ఇలాంటి సినిమాలు రీ రిలీజ్ ఎందుకు అని కూడా ప్రశ్నిస్తున్నారు. అయితే అందరూ ఇష్టమొచ్చినట్టు పాత సినిమాలు రీ రిలీజ్ చేస్తుండటంతో నేనెందుకు చేయకూడదు అనుకున్నాడో ఏమో ఆర్జీవీ కూడా తన సినిమాని రీ రిలీజ్ చేయబోతున్నట్టు ప్రకటించాడు. ఆర్జీవీ తన మొదటి సినిమా నాగార్జున 'శివ'తో ఇండస్ట్రీలో భారీ సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాతో కమర్షియల్ హిట్ కొట్టడమే కాక సినీ పరిశ్రమలో సాంకేతిక విప్లవం కూడా తీసుకొచ్చాడు ఆర్జీవీ. ఇప్పటికి ఆర్జీవీ గురించి చెప్పాలంటే శివ సినిమా గురించే ఫస్ట్ చెబుతారు. అందుకే తన మొదటి సినిమా శివని రీ రిలీజ్ చేయబోతున్నట్టు ప్రకటించాడు ఆర్జీవీ. శివ సినిమాలో నాగార్జున సైకిల్ చైన్ లాగే పవర్ ఫుల్ సీన్ లో నాగార్జున ఫేస్ కు తన ఫేస్ పెట్టి వీడియో రిలీజ్ చేసి ఈ విషయాన్ని తెలిపాడు. దీంతో ఈ వీడియో కూడా వైరల్ గా మారింది. ఇక శివ రీ రిలీజ్ చేస్తానని చెప్పడంతో సినిమా లవర్స్ ఈ సినిమాని థియేటర్స్ లో చూడాలని ఎదురుచూస్తున్నారు.



## బికినిలో మానుషి చిల్లర్.. బీచ్‌లో ఎంజాయ్ హాట్ ఫోటోలతో ఇంటర్నెట్‌లో హీట్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 30: మానుషి చిల్లర్ సమ్మర్ 2024కి బీచ్‌లుక్స్‌తో తన అభిమానులను బాగా ఎంటర్‌టైన్ చేస్తుంది. తన లుక్స్‌తో ఇంటర్నెట్‌లో హీట్ పెంచుతుంది.

## గోల్డెన్ డ్రెస్‌లో మిల్కీ బ్యూటీ.. స్టన్నింగ్ ఫోజులతో మతి పోగొడుతూ

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 30: మిల్కీ బ్యూటీ తమన్నా అరణ్మనై మూవీ ప్రమోషన్‌లలో బిజీగా ఉంది. దానికోసం గోల్డెన్ కలర్ డ్రెస్‌లో తమన్నా చాలా స్టన్నింగ్‌గా ముస్తాబైంది.




## కల్కి సినిమాకు అంత బడ్జెట్ ఎందుకైందో బయటపెట్టిన ప్రభాస్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 30: ప్రభాస్-నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వస్తున్న 'కల్కి 2898 ఏడీ' సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వచ్చే నెల 27న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న ఈ సినిమా కోసం భారీగా ఖర్చు చేశారు. సినిమా బడ్జెట్ ఎక్కువ కావడానికి గల కారణాన్ని ప్రభాస్ తాజాగా బయటపెట్టాడు. ఈ సినిమాను అంతర్జాతీయ ప్రేక్షకుల కోసం రూపొందించామని, అందుకనే బడ్జెట్ ఎక్కువైందని తెలిపాడు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇంగ్లిష్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రభాస్ ఈ విషయాన్ని వెల్లడించాడు. కల్కి మూవీ గ్లోబల్ రేంజ్‌లో ఉంటుందని తెలిపాడు. దేశంలోనే గొప్ప నటీనటులను తీసుకున్నట్టు చెప్పాడు. తనను అందరూ పాన్ ఇండియా స్టార్ అని పిలుస్తున్నారని, అయితే ఆ పిలుపు తనపై ఎలాంటి ప్రభావం చూపబోదని పేర్కొన్నారు. అయితే, తనను అలా పిలవడాన్ని మాత్రం అభిమానులు ఇష్టపడతారని వివరించారు. అలా పిలవడం వాళ్లకు సంతోషాన్ని ఇస్తుందని పేర్కొన్నాడు. దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. కల్కి సినిమా చూసిన తర్వాత మరో ప్రపంచంలోకి వెళ్లి వచ్చామన్న భావన ప్రేక్షకుల్లో కలుగుతుందని పేర్కొన్నాడు. అవతార్ సినిమా చూసిన తర్వాత తాను అలాగే ఫీల్ అయినట్టు చెప్పారు. సినిమాలోని పాత్రల పేర్లు కూడా అంతర్జాతీయ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకునే పెట్టినట్టు వివరించారు. తెలుగుతోపాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళంతోపాటు ఇంగ్లిష్ సహా మరికొన్ని విదేశీ భాషల్లోనూ సినిమాను విడుదల చేయబోతున్నట్టు తెలిపారు.





## సమ్మర్‌లో సెగలు పుట్టిస్తున్న బ్యూటీ కరీనా.. లేటెస్ట్ పిక్స్ చూస్తే అంతే..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 30:వివియెన్ వెస్ట్‌వుడ్ ఆఫ్-షోల్డర్ షిమ్మరీ గౌను వేసుకున్న కరీనా కపూర్ .. ఆ పిక్స్ ఇన్ స్టా అకౌంట్లో షేర్ చేసింది. ఆ పాటోస్ చూసిన ఫ్యాన్స్ టూ హాట్ అంటూ పోస్టులు పెడుతున్నారు.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838